# హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి



**సూర్యాపేట జూన్ 08 మనం ప్రతినిధిః** జిల్లా ఆర్మడ్ రిజర్వు నందు పని చేస్తున్న 2009 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుళ్లు 9 మందికి హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతులు పొందారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యలయంలో ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ చేతులమీదుగా ఉత్తర్వులను అందజేసి, అభినందనలు తెలుపుతు శుభాకాంక్షలు తెలిపారు. పదోన్నతి పొందినవారిలో వెంకటేశ్వర్లు, రమేష్, ఆంజనేయులు, అంజిరెడ్డి, సీతరాములు, రాంబాబు, నరేష్, లింగనాయక్, నరేందర్‌లు పదోన్నతులు పొందారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... విధీ నిర్వహాణలో ప్రమోషన్ పొందటం అనేది ఉద్యోగులకు మరింత బాధ్యతను పెంచుతుందని అన్నారు. అంచనాలకు అనుగుణంగా క్రమశిక్షణతో పని చేసి తోటివారికి ఆదర్శంగా నిలువాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ సంక్షేమం అధ్యక్షుడు రాంచందర్‌గౌడ్, ఆర్మడ్ రిజర్వు అడ్మిన్ శ్రీనివాసరావు పాల్గోన్నారు.




మనం
నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం | 9 | జూన్ | 2023 | పేజీలు : 6


# అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కలెక్టర్



**భువనగిరి, జూన్ 8 (మనం న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గురువారం నాడు ఊరూరా చెరువుల పండగ సందర్భంగా భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామం కట్టమైసమ్మ దేవాలయం వద్ద పూజా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొని బోనం ఎత్తుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# వెజ్, నాన్ వెజ్ మార్కెట్ ప్రారంభానికి నోచుకునేది ఎప్పుడో.. ?

**నాగార్జునసాగర్ జూన్ 8 (మనం న్యూస్) :**



నందికొండ మున్సిపాలిటీ పరిధిలో టియుఎఫ్ఐ, ఎస్ డి ఎఫ్ 25 కోట్ల రూపాయల నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులలో ప్రత్యేకంగా నిర్మిస్తున్న వెజ్, నాన్ వెజ్ మార్కెట్ కాంప్లెక్స్ ఒకటి. ఈ మార్కెట్ నిర్మాణ పనులు నేటికి నత్తనడకన కొన సాగుతున్నాయి . మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన జరిగి మూడేళ్లు పూర్తికావస్తున్నా నిర్మాణ పనులలో జాప్యం,ఇప్పటికి పనులు ముందుకు సాగకపోవడం గమనార్హం . తెలంగాణ రాష్ట్రం ఏర్పడినతరువాత దాదాప ుఆరుసంవత్సరాలకు నందికొండ నూతన మున్సిపాలిటీగా ఏర్పడింది. ఆ తరువాత ఉప ఎన్నికలో ఇచ్చిన హామీలో భాగంగా నందికొండ మున్సిపాలిటీ అభివృద్ధి పనులలో వెజ్, నాన్ వెజ్ మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ కాంప్లెక్స్ నిర్మాణానికి స్థానిక బి ఆర్, డామ్ డివిజన్ కార్యాలయం ఎదురుగా ఎకరం స్థలాన్ని ప్రభుత్వం కేటాయించడం జరిగింది. ఉప ఎన్నికల సమయంలో నల్లగొండ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జగదీష్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం జరిపించారు , వెంటనే నిర్మాణదశ పనులు ప్రారంభ మయ్యాయి . రాను,రాను ఈ పనులు నత్త నడకకు దారితీసాయి ఈ నిర్మాణ పనులు ఈ విధంగా నత్తనడకన కొనసాగటానికి అధికారుల నిర్లక్ష్యమో, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమో తెలియడం లేదు.గత మార్చి 28వ తేదీన నందికొండలో మున్సిపాలిటీ అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ కుష్భూ గుప్తా ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ విషయమై సంబంధిత అధికారులను అడిగితే బడ్జెట్ లేదు అనే సమాధానం చెబుతున్నారు.వెంటనే ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని నిర్మాణ పనులలో జాప్యం జరగకుండా పనులు వేగవంతం చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

# జీతెలుగులో సరికొత్త సీరియల్

**సూర్యాపేట టౌన్ జూన్ 08 మనం న్యూస్ః**




రెండు తెలుగు రాష్ట్రాలలో 24 గంటలు ప్రజలకు వినోధం, ఆహ్లాదాన్ని పంచుతున్న జీ తెలుగు మరో సరికొత్త సీరియల్‌తో వీక్షకుల ముందుకు వస్తుందని చానెల్ యాజమాన్యం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా చదువుపై ఇష్టంతో నలుగురికి బోధించే టీచర్‌ను పెళ్లాడాలని కలలు కనే ఒక అమ్మాయి, తన కొడుకు నలుగురికి బ్రతకడం నేర్పించే బడిపంతులని గర్వపడే ఓ తల్లి, వారిద్దరి అంచనాలకు అందని ఉద్యోగం చేస్తు వేదన చెందే వ్యక్తి జీవితంతో ముడిపడిన కథతో సాగే సీరియల్ మావారు సీరియల్ అని తెలిపారు. వీక్షకులకు చిన్ననాటి పాఠశాలలో చదుకున్న నాటి రోజులను గుర్తు చేసే దారావాహికఅని, భార్యభర్తలు, అత్తకోడళ్ల బంధానికి సరికొత్త అర్థం చెబుతుందని, ఉపాధ్యాయుడినే పెళ్లాడ లని కలలు కనే శ్రీవిద్య, కొడుకును అందరు గౌరవించే ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నాడని సంతోషించే పార్వతి, తల్లి సంతోషం కోసం అబద్ధం చెప్పి వేదన చెందే గణపతి వంటి ప్రధాన పాత్రలతో ఈ కథ నడుస్తుందని, ఈ నెల 12 నుండి ప్రతి సోమవారం నుండి శనివారం వరకు సాయంత్రం 07:30 గంటలకు ప్రసారం కానుందన్నారు.

# గర్భిణిలకు న్యూట్రిషన్ కిట్లను అందజేయాలిః ఎంఏ రిజ్వి



**సూర్యాపేట జూన్ 08 మనం ప్రతినిధిః**

తెలంగాణ రాష్ట్ర అవతరణ సందర్భంగా దశాబ్ధి ఉత్సవాలలో ఈ నెల 14 న వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని, ముఖ్యంగా 07 నుండి 09 నెలల గర్భిణిలకు న్యూట్రిషన్ కిట్లను అందజేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి ఎస్ఎంఎ రిజ్వి జిల్లా వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కార్యలయంలో దశాబ్ధి ఉత్సవాలకు సంబంధించి కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌లతో కలిసి సన్నాహ సమావేశంలో పాల్గోని మాట్లాడారు. ప్రజలు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించారు. వైద్య ప్రగతిపై కరపత్రాలు పంపిణి చేయాలన్నారు. ఆశాకార్యకర్తలకు చీరెలను పంపిణి చేయాలని, ఉత్తమ వైద్య సేవలు అందించిన వైద్యులకు ప్రశంస పత్రాలు అందజేయాలని, ఆరోగ్య దినోత్సవవేడుకల్లో వైద్యాధికారులు నిబద్ధతతో కలిసి పని చేయాలని, ఎక్కడ ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూసుకోవాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ..... దశాబ్ధి ఉత్సవాల నిర్వహణలో భాగంగా ఆరోగ్య దినోత్సవాన్ని ఈ నెల 14న నిర్వహిస్తున్న సందర్భంలో ఉదయం 11 గంటలకు ర్యాలీలు చేపట్టి, సభావేదికకు రావడం, అలాగే జ్యోతి ప్రజ్వలన, వైద్యుల ప్రగతిపై కర ప్రతాల పంపిణి, వైద్యవృత్తిలో వివిధ స్థాయిలలో ఉత్తమ సేవలు అందించిన వైద్యులకు ప్రశంస పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఆరోగ్య శ్రీ ద్వారా వివిధ రకాల వైద్య చికిత్సలు పొందిన వారితో వేదికపై మాట్లాడించడం జరుగుతుందని కలెక్టర్ వైద్య ప్రగతిపై డాక్యూమెంటేషన్ ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డా. కోటా చలం, మెడికల్ కాలెజ్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, డిఐఓ డా. వెంకటరమణ, వైద్యాధికారులు, పిఓలు తదితరులు పాల్గోన్నారు.

## శోభారాణి మృతి పై వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలి



**మిర్యాలగూడ, జూన్ 8(మనం న్యూస్) :** వడ్డెరవృత్తిదారుడు దండుగుల.వెంకన్న కూతురు దండుగుల శోభారాణి గత నెల 27న సాయంత్రం వైష్ణవి అపార్ట్మెంట్ లో మృతిచెందిన సంఘటనపై. ప్రజాసంఘాల కార్యాలయం ఆఫీసు మిర్యాలగూడ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు.విఘ్నేశ్, రాష్ట్ర నాయకులు వరికుప్పల.ముత్యాలు లు మాట్లాడుతూ కొంతమంది ఇంటి వద్ద ఉన్న దండుగుల శోభారాణి కి పోను చేసి వైష్ణవి అపార్ట్మెంట్ కు పిలిచి, అక్కడ వచ్చిన శోభారాణి ని లైగింకంగా వేదించిదంతో శోభారాణి ప్రతిఘటించడంతో పథకం ప్రకారం హత్యను ఆత్మహత్య గా చిత్రీకరింస్తున్నారని అన్నారు. శోభారాణి మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు.మెబైల్ డాటా మరియు సిసి కెమెరాల ఫుటేజిల ఆధారంగా డియస్ పి . ఆధ్వర్యంలో విచారణ జరిపి, శోభారాణి మృతిపై రీ పోస్టుమార్టం చేయాలని డిమాండ్ చేశారు. అసలు నేరస్థులను శిక్షించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దండుగుల. శోభరాణి కి జరిగే వరకు వడ్డెర వృత్తిదారుల సంఘం అండ ఉంటుందని తెలిపారు. శోభారాణి కి కుటుంబాకి న్యాయం జరగనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన తీవ్రంగా చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో దండుగుల.వెంకన్న,దండుగుల. అలివేలు,వేముల.వెంకటేష్,దండుగుల.నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చేపలు ఆరోగ్యకరమైన ఆహారం

### అందుకే ఉచిత చేప పిల్లల పంపిణీ  చెరువు పండగ కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే



**నల్లగొండ, జూన్ 7 (మనం ప్రతినిధి):** గత పాలకుల కాలంలో చెరువులు కుంటలు వాగుల్లో కంపచెట్లు మొలుచేదని స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. గురువారం ఎన్జీ కళాశాల లో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చేపల పండుగ కార్యక్రమాన్ని మత్స్యశాఖ జిల్లా అధికారి వెంకయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన మూడు రోజుల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలో ప్రాజెక్టులు పూర్తి చేసుకొని మిషన్ కాకతీయ ద్వారా చెరువులు, కుంటలు, వాగులు నిండుకుండల జలకలాడుతున్నాయని అన్నారు. చేపలు మంచి ఆరోగ్యకరమైన ఆహారం అని గుర్తించి కేసీఆర్ ప్రతి సంవత్సరం కోట్లల్లో ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అందుకే వాగుల్లో కుంటలల్లో ఎక్కడపడితే అక్కడ చేపలు దొరుకుతున్నాయని అన్నారు. ముదిరాజులు,గంగపుత్రులు,మత్స్యకారులను గుర్తించి వారి అభివృద్ధికి కృషి చేస్తు కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. అన్ని విధాలుగా సమకూర్చుతున్నందుకు పండగ చేసుకోవడం జరుగుతుందని కేసీఆర్ కి మనమందరం సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన స్టాల్స్ లో ఏర్పాటు చేసిన వంటకాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రావణ్ కుమార్, సూపరిడెంట్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బోయినపల్లి శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్ ,సింగం రామ్మోహన్రావు, సింగం లక్ష్మి, బోల వెంకట్ ముదిరాజ్, లోకరబోయిన వెంకటరమణ ముదిరాజ్, అంబటి వెంకన్న, ముదిరాజులు మత్స్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు ఆటపాట కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ప్రజల జీవనావృద్ధి కోసమే చెరువుల అభివృద్ధి

### చెరువుల పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే కూసుకుంట్ల



**మునుగోడు జూన్ 08 (మనం న్యూస్) :** ప్రజల జీవనాభివృద్ధి కోసమే చెరువుల అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం మండల పరిధిలోని పెద్ద చెరువులో నిర్వహించిన చెరువుల పండుగ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాకతీయుల కాలంలో నిర్మించిన చెరువులు సరైన నిర్వహణ, పర్యవేక్షణ లేని కారణంగా పూడిపోవడం, ఆక్రమణలకు గురయ్యాయని చెప్పారు. వీటిని పరిరక్షించి వాటికి పూర్వవైభవం తీసుకురావాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందన్నారు.మిషన్ కాకతీయ కార్యక్రమం క్రింద రాష్ట్రంలో ఉన్న 46,623 చెరువు కట్టలను పటిష్టపర్చడం, తూములు, కాలువల మరమ్మతులు వంటి అభివృద్ధి చేపట్టారని తెలిపారు. దీంతో నేడు చెరువులు నిండుగా నీటితో కళకళ లాడుతున్నాయని వివరించారు. చెరువుల అభివృద్ధి తో పాటు పరిసరాలు ఎంతో సుందరంగా మారి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం లభిస్తుందని అన్నారు. నూతన రిజర్వాయర్ ల నిర్మాణం, చెరువుల పునరుద్ధరణ, చెక్డ్యాంల నిర్మాణంతో గణనీయంగా భూగర్భ జలాలు పెరిగాయని, తద్వారా సాగుభూమి విస్తీర్ణం పెరిగి పంటల దిగుబడి భారీగా పెరిగిందని వెల్లడించారు. చెరువుల పునరుద్ధరణతో భూగర్భ జలాలు వృద్ధి చెందాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని నీటి వనరులలో చేప పిల్లలను విడుదల చేయడం వలన అటు మత్స్యకారులు, సమృద్ధిగా సాగునీటి లభ్యత తో రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని చెప్పారు. అనంతరం దశాబ్ది ఉత్సవాల సందర్భంగా చెరువు కట్టపై ప్రతిష్టించిన పోతురాజ్ దేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ కార్యక్రమ లో జెడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, జడ్పిటిసి నారబోయిన స్వరూప రాణి, సర్పంచ్ మిర్యాల వెంకన్న, ఎంపిటిసిలు బొడ్డు శ్రావణి, ఎంపీడీవో విజయభాస్కర్, ఐబి డీఈ ప్రేమ్ కుమార్, కార్యదర్శి మురళీమోహన్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బండ పురుషోత్తం రెడ్డి, నాయకులు బొడ్డు నాగరాజు గౌడ్, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, ఈద శరత్ బాబు, ఎడవల్లి సురేష్, పందుల నరసి ంహ, వనం సురేష్, అధికారులు పాల్గొన్నారు.

## సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం



**చండూరు, జూన్ 8(మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ చల్ల మల్ల కృష్ణారెడ్డి పిలుపు మేరకు చండూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వద్దేపల్లి భాస్కర్ సాగర్ ఆధ్వర్యంలో చండూరు మున్సిపల్ కేంద్రంలో తెలంగాణ ఇచ్చిన పార్టీ తెలంగాణ ఇచ్చిన దేవతగా సోనియా గాంధీ చిత్రపటానికి పాలభిషేకం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మరియు మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చలమల్ల కృష్ణారెడ్డి గారు హాజరైనారు. ఇట్టి కార్యక్రమంలో వద్దేపల్లి భాస్కర్ సాగర్, మల్లర్జున్ దేవా, బొమ్మ కంటి శేఖర్, రహీం బాబా, సయ్యద్ జావిద్, వంగూరి యాదయ్య, మాస కృష్ణ, కురుపాటి గణేష్, చొప్పరి రాజు, మహమ్మద్ రఫీ, రాపోలు వెంకటేశం, శ్రీనివాస్ రెడ్డి, ఆవుల అశోక్, సోము లింగస్వామి, పాలకూరి నాగరాజు, మహమ్మద్ ఖలీల్, సమీర్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**మిర్యాలగూడ, జూన్ 8(మనం న్యూస్) :** మిర్యాలగూడ పట్టణంలోని బండి కన్వెన్షన్ హాల్లో జరిగిన మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులు సోదరుడు శ్రీ శే: మట్టపల్లి సోమయ్య కుమారుడు సునీల్ – సరిత ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నల్గొండ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి. ఎంపీపీ నూకల సరళ గారు,పిఏసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ,మండల రైతు బంధు సమితి అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే చిరుమర్తి



**కేతేపల్లి, జూన్ 08,(మనం న్యూస్):** కేతేపల్లి మండలంలోని చీకటిగూడెం నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.ఈ కార్యక్రమంలో స్థానిక జెడ్పీటిసి బొప్పని స్వర్ణలత, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మారం వెంకట్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తిప్పర్తి ఎస్సైగా స్వీకరించిన ధర్మ



**తిప్పర్తి, జూన్ 8 (మనం న్యూస్) :** తిప్పర్తి ఎస్సైగా నకిరేకంటి ధర్మ గురువారం బాధ్యతలు స్వీకరించారు .తిప్పర్తి ఎస్సైగా పనిచేసిన వాస ప్రవీణ్ కుమార్ నల్గొండ డి సి ఆర్ బి కు బదిలీ అయ్యారు .ఈ సందర్భంగా ఎస్సై ధర్మ మాట్లాడుతూ ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు .యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సుచించారు

# భౌతికవాద సిద్ధాంతాలకు జర్నలిస్టులు దగ్గరగా ఉండాలి

–సీనియర్ జర్నలిస్టు సామ మల్లారెడ్డి



**భువనగిరి, జూన్ 8 (మనం న్యూస్):** భావ వ్యాప్తి భౌతిక వ్యాప్తికి పరస్పర వ్యతిరేక వైషమ్యాలు ఉన్నాయని వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సమాజానికి ఉపయోగపడే మునుపటి జర్నలిజానికి ప్రస్తుత జర్నలిస్టులు శ్రీకారం చుట్టాలని సీనియర్ జర్నలిస్టు సామా మల్లారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం భువనగిరి పట్టణం లో గల తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల భవనం లో కామ్రేడ్ కొలుపుల మల్లేశం స్మారకార్థం జర్నలిస్టులకు అవార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.అంతకు ముందు జర్నలిజం –సమాజం –బాధ్యత అనే అంశం పై సెమినార్ . కొలుపుల విజయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మల్లా రెడ్డి మాట్లాడుతూ సమాజ హితం కోరే జర్నలిస్టులకు ప్రస్తుతం రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తపరిచారు. వారి సౌకర్యార్థం ప్రత్యేక రక్షణ చట్టం తేవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా అవసరాలను గుర్తు చేస్తూ ప్రశ్నించే గొంతులను నొక్కుతున్నారని అన్నారు. ప్రజారంజక పాలనను అందించే దిశగా పాలకులు ఉండాలని కోరుకునే వారు జర్నలిస్టులు అని గుర్తు చేశారు. వారి కనీస అవసరాలు తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ మాట్లాడుతూ ప్రపంచీకరణతో విషయ సంస్కృతి జరిగిందని ఆవేదన వ్యక్తపరిచారు. కార్పొరేట్ వ్యవస్థలో విలువలు లేవని పూర్తిగా లాభార్జననే ధ్యేయంగా ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభం గా ఉన్న పత్రికలు నేడు కొమ్ముకాసే విధంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. జర్నలిస్టులు బాధ్యతతో పనిచేసి ప్రజలకు సేవ చేయాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలతో పాటు అవినీతి అక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిజాలను మాత్రమే రాయాలని కోరారు. పీసీసీ కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి తను చేసిన పోరాటాలకు నాటి పత్రికలు ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి పాలకుల దృష్టికి తీసుకువెళ్లాయన్నారు. దీంతోటే నాడు సమస్యలు పరిష్కారమయ్యాయి అన్నారు. ప్రస్తుతం పెయిడ్ ఆర్టికల్ అనే వ్యవస్థ వచ్చిందని అది బాధాకరమన్నారు. ఎలక్షన్లలో యాజమానులు తమ పత్రికలను కాపాడుకోవడం కోసం జర్నలిజాన్ని తాకట్టు పెడుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులకు ఎండి ఖాజా, గోవర్ధన చారి, ఎంబా నరసింహులు, మడికొండ మల్లేశం, మరాఠీ రవి, పత్తిపాటి ఆనంద్, పాశం నవీన్, గడిసందుల నాగరాజు, కూరెళ్ల మల్లేశం, గుండేటి హరిబాబు, భువనగిరి మల్లేశం, ముత్యాల జలంధర్, శ్రీనివాస్, కొడారీ వెంకటేష్, కొలుపుల మల్లేశం, స్మారక జర్నలిస్టు ఉత్తమ అవార్డులను అందజేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కొలుపుల వివేకానంద ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గుర్రాల శివ, కొలుపుల నిఖిలేశ్వర్, కొలుపుల రమేష్, ఆరే విజయ్ కుమార్, అజయ్ సింగ్ పాల్గొన్నారు.

# రైతులను నిలువు దోపిడీ చేస్తున్న మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి: సిపిఎం



**వలిగొండ, జూన్ 8 (మనం న్యూస్):** వలిగొండ మండల పరిధిలోని అనేక గ్రామాల్లో ఐకెపి, సింగిల్ విండో కేంద్రాల్లో రైతుల నుండి సేకరిస్తున్న ధాన్యంలో తరుగు పేరుతో నిలువు దోపిడీ చేస్తున్న రైస్ మిల్లర్స్ పై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని, లారీల కొరతను వెంటనే నివారించేందుకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ కి గురువారం రోజున వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ వలిగొండ మండలంలోని అనేక గ్రామాల్లో ఐకెపి,సింగిల్ విండో కేంద్రాల్లో రైతులనుండి మిల్లర్లు సేకరిస్తున్న ధాన్యాన్ని తరుగు పేరుతో నిలువు దోపిడీ చేస్తూ రైతులకు తీవ్రమైన నష్టం చేస్తున్నారని అన్నారు ముఖ్యంగా మండల పరిధిలోని సంగెం, వర్కట్ పల్లి గ్రామాల నుండి పోచంపల్లి మండలం పెద్దరావులపల్లి గ్రామంలో గల సోమేశ్వర పార్ బాయిల్ రైస్ మిల్ రెండు గ్రామాల రైతులను తీవ్రంగా దోచుకుంటుందని అన్నారు. ధాన్యాన్ని ఆన్ లోడ్ చేసుకున్న వెంటనే తరుగు చూపించకుండా వారం రోజుల తర్వాత తరుగు కింద తగ్గించమని చెపుతున్నారని అన్నారు. ఒక్కో లారీకి సుమారు 15–నుండి 20 బస్తాల ధాన్యాన్ని తక్కువ చేసి బిల్లులు ఇస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పులిగిల్ల, సంగెం గ్రామాల్లో ఇంకా ధాన్యం మిగిలి ఉందని వెంటనే లారీల కొరతను నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దొడ్డి భిక్షపతి, కొమ్మిడి సత్తిరెడ్డి లు పాల్గొన్నారు.

# లింగోటం చెరువు కట్టపై ఘనంగా దశాబ్ది ఉత్సవాలు

కెసిఆర్ గారు రైతు పక్షపాతి :ఎంపీపీ



**నాంపల్లి, జూన్ 7(మనం న్యూస్ ) :**
తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈరోజు చెరువుల దగ్గర జరిగిన ఉత్సవాల్లో నాంపల్లి మండల ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత రవీందర్ రెడ్డి గారు నాంపల్లి మండలం లోని స్వాములవారి లింగోటం గ్రామ చిన్న చెరువు కట్ట దగ్గర జరిగిన ఉత్సవాలలో పాల్గొని , పూజలు చేసి,బోనాలతో, బతుకమ్మ లతో ఊరంతా కొట్టి దగ్గర కి వచ్చి, బతుకమ్మ ఆడి అనంతరం గ్రామస్తులతో కలిసి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ ఈ వెంకటేశ్వరరావు, ఈ ఈ ఎలమందయ్య, డి ఈ సుధాకర్ సూర్యనారాయణ రెడ్డి జాన్ నాయక్, పలువురు ఎ ఇ లు , ఎంపీడీవో కొత్తపల్లి శేషు కుమార్, ఆర్ ఐ, స్థానిక ఎంపీటీసీ బెక్కం రమేష్ , స్థానిక సర్పంచ్ ఏ పాండు, వడ్డేపల్లి సర్పంచ్ బుషిపాక లీలప్రియ నగేష్,చిట్టెంపాడు సర్పంచ్ చంద్రమౌళి, లింగోటం ఉప సర్పంచ్ ఆవుల వెంకటయ్య, రైతులు, ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క యాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, ఎంపీపీ భవానీ పవన్ కుమార్



**చింతపల్లి జూన్ 8(మనం న్యూస్):** సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన మార్చ్ పాద యాత్రలో గురువారం మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, చింతపల్లి ఎంపీపీ కొండూరి భవానీ పవన్ కుమార్ పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణ్, పాల్గొన్నారు.

## ఘనంగా శతాబ్ధి ఉత్సవాలు

....గౌడుకొండ్ల గ్రామ సర్పంచి శ్రీదేవీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు



**చింతపల్లి జూన్ 8(మనం న్యూస్):** సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు చింతపల్లి మండలం గొడకొండ్ల గ్రామపంచాయ కార్యాలయంలో గౌడుకొండ్ల గ్రామ సర్పంచి కొండూరి శ్రీదేవీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ....అన్నీ వర్గాల ప్రజల సంక్షేమం కోసం కేసీఆర్ కృషి చేయడం జరుగుతుందన్నారు.

## నడిగూడెం గ్రామంలో ఘనంగా దశాబ్ది ఉత్సవాలు



**నకిరేకల్, జూన్ 08,(మనం న్యూస్):** నకిరేకల్ మండలంలోని నడిగూడెం గ్రామంలో దశాబ్ది ఉత్సవాలు గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు.గ్రామ ప్రజలు, మహిళలు, బొనలు,కోలాటలు, బతుకమ్మ లతో గ్రామపంచాయతి నుండి చెరువు వరకు బారి ర్యాలీ తో కలిసి వెళ్ళారు.ఈ కార్యక్రమంలో నడిగూడెం సర్పంచ్ మాద నాగరాజ్ గౌడ్, ఉప సర్పంచ్ రాచకొండ గోవిందు, ఎంపీటీసీ లోడ సాగర్, మాదారామరాజు గౌడ్ మాజీ ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్స్ మాదా వెంకట్, మాదా శీను సంధ్య, నడిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు మాధ వెంకట్, మాదా నరేందర్ ,యూత్ అధ్యక్షుడు ,తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన రోజు కార్యక్రమంలో పాల్గొన్నా మాజీ ఎంఎల్ఏ వేదాస్ వెంకయ్య

**నకిరేకల్, జూన్ 08,(మనం న్యూస్):** నకిరేకల్ పట్టణంలోని గుడిపాటి ఫంక్షన్ హాల్ లో జరిగిన యూత్ కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు గుండా జలంధర్ రెడ్డి తమ్ముడు గుండా నరేందర్ రెడ్డి కళ్యాణి గార్ల కుమారుని పుట్టినరోజు కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు వేదాస్ వెంకయ్య మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వేదాస్ శ్రీధర్ కుమార్.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నకిరేకల్ మండల అధ్యక్షులు కొత్తపల్లి సైదులు, ఎస్సీ సెల్ నాయకులు కొత్తపల్లి సతీష్,గణేష్,రాజు,సైదులు, పాల్గొన్నారు.



# ఫార్మా కంపెనీని సీజ్ చేయాలి

**సూర్యాపేట టౌన్ జూన్ 08 మనం న్యూస్:**
పట్టణంలోని దురాజ్‌పల్లి సమీపంలో గల సువెన్ ఫార్మా కంపెనీని సీజ్ చేయాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏఓ శ్రీదేవికి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. సువెన్ ఫార్మాను 1989లో జాస్తి వెంకటేశ్వర్రావు కోటి రూపాయల పెట్టిబడితో 10 ఎకరాల్లో మొదలుపెట్టి ఇక్కడ వచ్చిన లాభాలతో ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలలో పలు ఫార్మా కంపెనీలను స్థాపించాడని, ఇక్కడి అమాయక గిరిజనులను మోసం చేసి తక్కువ ధరకు భూములను కొనుగోలు చేసి ఫార్మా కంపెనీని విస్తరించారని, ఈ కంపెనీలో ఏదైనా ప్రమాదం జరిగి బ్లాస్ట్ చోటుచేసుకుంటే 10 కిలోమీటర్లమేర స్మశానం అవుతుందన్నారు. దీంతో




ఇక్కడి భూమి, నీరు, గాలి కాలుష్యమవుతుందన్నారు. ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఫార్మాకంపెనీపై సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్‌యు నాయకులు అఖిల్, సింహాద్రి, పార్టీ నాయకులు నాగయ్య, జీవన్, వీరబాబు, మానస, శైలజ, పుష్ప, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# బాలికల పట్ల వివక్షతను విడనాడాలి

**తిరుమలగిరి జూన్ 08 మనం న్యూస్:**
బాలికల పట్ల వివక్షతను విడనాడాలని స్త్రీ పురుషులు ఇద్దరు సమానమేనని అదేవిధంగా తల్లిదండ్రులు పెంచాలని సర్పంచ్ ఎర్ర శోభ అన్నారు. గురువారం మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలో లింగ వివక్షత బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... మార్పు సోసైటి ఆధ్వర్యంలో కస్తురి దళిత ఉమెన్ కలెక్టివ్ సహాకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, సమాజంలో బాలికల పట్ల చిన్నచూపు చూస్తే బాలికల హక్కులకోసం ఉన్న చట్టాలను కఠినంగా అమలు చేయాలని కోరారు. బాల్య వివాహాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, చిన్న వయసులో బాలికలకు పెళ్లిళ్లు చేయకూడదని పేర్కొన్నారు. అనంతరం ఈ ఫౌండేషన్ ద్వారా శానిటరీ, నాప్‌కిన్స్‌ను అందజేశారు. వెంటనే ఆరోగ్య సమస్యలు ఉంటే తమకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సోసైటి సభ్యులు విప్లవ్ కూమార్, ఎఎన్ఎం సంధ్య, అంగనివాడీ కార్యకర్తలు పుష్పలత, అనిత,




శోభారాణి, స్వప్న, సునిత, అనంతరం, కిషోరా బాలబాలికల కమిటీని ఎన్నుకున్నారు.

# సాగు,త్రాగునీటి రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యత

**– మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువులకు జలకళ – ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**





**మఠంపల్లి,జూన్8,మనంన్యూస్:** తెలంగాణ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరవాత సాగు,త్రాగునీటి రంగాలకు అధిక నిధులు కేటాయించి వ్యవసాయ రంగానికి, త్రాగునీటి ఇబ్బంది లేకుండా అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని గుర్రంపోడు తండాలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చెరువులు, సాగునీటి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గుర్రంపోడు గ్రామంలో చేపట్టిన ఇరిగేషన్ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ముఖ్యఅతిథిగా హజరై ఇరిగేషన్ పనులు ప్రారంభించి చెరువులను పరిశీలించి, చెరువులలో పూలుచల్లి హారతి పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడాక ఇరిగేషన్ శాఖ ద్వారా, నాగార్జునసాగర్ ఎడవకాల్వ ఆధునీకరణ పనులు, లిఫ్టల, చెక్‌డ్యాంల నిర్మాణాలు చేపట్టి సాగునీరు అందని భూములకు కూడా నీరు అందేలా చేశామన్నారు. మిషన్ కాకతీయ ద్వారా నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో గల చెరువుల పూడికతీత పనులను చేపట్టి చెరువులను ఆధునీకరించామని, వేసవికాలంలో కూడా అన్ని చెరువులు నిండుకుండలా తలపిస్తున్నాయన్నారు. నీటి సమస్య, విద్యుత్ సమస్య ఎక్కడలేదని తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పార్వతికొండానాయక్, జెడ్పీటీసీ బానోత్ జగన్‌నాయక్, ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌ను ప్రారంభించిన చైర్ పర్సన్



**సూర్యాపేట టౌన్ జూన్ 08 మనం న్యూస్:** పట్టణంలోని పబ్లిక్ క్లబ్‌లో మత్స్యశాఖ ఆధ్వర్యంలో మృగశిర కార్తె, రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ ను గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ పాలనలో అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించుకున్నామని, మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి నేతృత్వంలో పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకున్నామని, 2014 ముందు ఉన్న ప్రభుత్వాలు ఏ రంగాన్ని పట్టించుకోలేదని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. ఈ సందర్భంగా మృగశిర కార్తెను పురస్కరించుకుని మత్స్యకారులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారి రూపేందర్‌సింగ్, సీఈఓ సురేష్, మత్స్య సంఘం అధ్యక్షుడు యాదయ్య, రేణుక, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి



**నడిగుడెం జూన్ 08 మనం న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని స్థానిక సర్పంచ్ వెంకట నర్సయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని తెల్లబెల్లి గ్రామంలో గల ఉన్నత ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ బడిబాటలో పాల్గొని మాట్లాడుతూ..... సర్కార్ పాఠశాలలో నాణ్యమైన విద్య దొరుకుతుందని, బడి ఈడు పిల్లలు ప్రతి ఒక్కరు పాఠశాలలకు వెళ్లాలని, బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఏ పాఠశాలలకైన తనవంతు సహాకారం ఎల్లప్పుడు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామారావు, వెంకటరమణ, బిక్షం, శ్రీనివాసరావు, సైదారావు, సిఆర్‌పి నంది గామ రామారావు, గ్రామ కార్యదర్శి విజయలక్ష్మి, ఎఓఎ లాల్ సాహెబ్, ఎఫ్ఎ సుధకార్, సామ్రాజ్యం, అనసుర్య, బల్లెమ్మ, రాణి, వెంకమ్మ, భావన, సమభావన సభ్యులు పాల్గొన్నారు.

## రెండు రోజుల చెస్ పోటీలు



**సూర్యాపేట టౌన్ జూన్ 08 మనం న్యూస్:** ఈనెల 10 నుండి 11వ తారీఖులు రెండు రోజుల పాటు పట్టణ ంలోని టిటిడి కళ్యాణ మండపంలో రాష్ట్ర సీనియర్ ఉమెన్ చెస్ పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి కృపాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా చెస్ పోటీలకు ఆసక్తి కలిగిన మహిళలు ఉదయం 10:00 గంటలలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. పోటీలలో గెలుపొందిన నలుగురిని గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో నిర్వహించే నేషనల్ టోర్నమెంట్‌కు పంపించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని చెస్ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాలకు చరవాణి 8555008996, 9394753343 సంఖ్యలను సంప్రదించాలని కోరారు.

# బిసి బందు పై నేడు జరిగే సభలో సీఎం ప్రకటించాలి

## జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్



**మునుగోడు జూన్ 08 (మనం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ దినోత్సవం నిర్వహిస్తోంది.... సంక్షేమ దినోత్సవం నిర్వహించడాన్ని తాము స్వాగతిస్తున్నాము... ఇదే సమయంలో జనాభాలో 60 శాతం ఉన్న బిసీల సంక్షేమం కోసం జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించి దానికి చట్టబద్ధత కల్పించినప్పుడే నిజమైన సంక్షేమ దినోత్సవం అవుతుందని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం మునుగోడు మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 9సంవత్సరాల బిఆరెస్ పాలనలో బీసీలకు సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ లో నిధులు కేటాయించాలని బీసీలు డిమాండ్ చేస్తున్నప్పటికీ ...బిసిల డిమాండ్లను పరిగనలోకి తీసుకోకుండా 60 శాతం ఉన్న బీసీలకు 3 శాతం నిధులు కేటాయించి...2 శాతం ఖర్చు చేసి సంక్షేమ దినోత్సవం అంటే బిసిలు ఎలా నమ్ముతారని జాజుల ప్రశ్నించారు.నిజంగా బీసీలపై కేసీఆర్ కు చిత్తశుద్ధి ఉంటే 9న మంచిర్యాలలో జరిగే సంక్షేమ దినోత్సవం బహిరంగ సభలో బిసిలకు సబ్ ప్లాన్ పెడుతామని, దళిత బంధు తరహాలో బిసి బంద్ పెడతామని కెసిఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. తొమ్మిదేళ్ల కెసిఆర్ పరిపాలనలో 5లక్షల కోట్లు అప్పు చేస్తే అందులో సగం 2 లక్షల 50 వేల కోట్లు బిసిలపై భారం మోపి కేవలం 35 వేల కోట్లు సంక్షేమానికి కేటాయించింది వాస్తవం కాదా అని ఆయన నిలదీశారు.బిసి బంద్ ప్రకటిస్తేనే బిసి సమాజం ప్రభుత్వానికి అండగా ఉంటారని, లేకుంటే బీసీల ఆగ్రహాన్ని ప్రభుత్వం చూడాల్సి వస్తుందని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఈదులకంటి కైలాష్ గౌడ్, జిల్లపల్లి యాదయ్య, కందుల ప్రభాకర్, కందుల లింగస్వామి, బండిగారి రాజు, జాజుల జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలకు హాజరైన శాసనమండలి ఛైర్మన్



**మిర్యాలగూడ టౌన్, జూన్ 08 (మనం న్యూస్) :** మిర్యాలగూడ నియోజకవర్గంలో ఈరోజు జరిగిన పలు వివాహ వేడుకల్లో నూతన వధూవరులను ఆశీర్వదించిన శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు,నల్గొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి గారు,మిర్యాలగూడ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు గారు మరియు తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డి గారు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో నల్లగొండ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రైతు బంధు సమితి సభ్యులు కుందూరు వీరకోటి రెడ్డి, డీ.సీ.ఎం.ఎస్ వైస్ చైర్మన్ దుర్గం పూడి నారాయణరెడ్డి,యం.డి యూసుఫ్,పడిగాపాటి పెదకోటి రెడ్డి,దారగాని వెంకటేశ్వర్లు,పాక్స్ చైర్మన్ వేలిశెట్టి రామకృష్ణ, మిర్యాలగూడ మండల పార్టీ అద్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, మిర్యాలగూడ మండల రైతు బంధుసమితి అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు,నాయకులు యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, పిస్కే ప్రసాద్,ఎమ్ ప్పి టి సిలు సోమ్ సైదిరెడ్డి, బాల లక్ష్మీ సత్యనారాయణ,కో ఆప్షన్ సభ్యులు నాగుల్ మీరా,మాజీ సర్పంచ్లు బైరం నర్సయ్య,గుగులోతు వీరబాబు, ఉప సర్పంచ్ సోమయ్య,పశ్య శ్రీనివాస్ రెడ్డి, మంచ్య నాయక్, ఘంట శ్రవణ్ రెడ్డి, కందుల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలగిరిలో ఊరూర చెరువుల పండగ ఉత్సవం




**పెద్దఅడిశర్లపల్లి, జూన్ 8 (మనం న్యూస్) :** నల్గొండ జిల్లా పీ.ఏ.పల్లి మండలం తిరుమలగిరి గ్రామంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవంలో భాగంగా చెరువు కట్టలపై ఉత్సవాలు ప్రారంభం చేసి బతుకమ్మ సంబరాలు ఊరకట్టపై చెరువు పై ఆడుతూ బోనాలు దేవునికి సమర్పించారు.గ్రామంలో ఉన్నటువంటి ఊర చెరువుపై బతుకమ్మ ఆడి సంబరాలను గ్రామస్తులు అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది. బోనాలు దేవునికి సమర్పించిన అనంతరం గ్రామస్తులతో కలిసి సహంపక్తి భోజనాలు చేయడం జరిగింది. అధిక సంఖ్యలో గ్రామస్తులు పాలొ ్గన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరియు అంగన్వాడి టీచర్లు,గ్రామ మహిళా సమైక్య సభ్యులు, ఆశ వర్కర్ పర్వస్ వర్కర్స్, గ్రామ అధ్యక్షురాలు, మరియు వివో,మహిళలు, గ్రామస్తులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా చెరువుల పండుగ



**తిరుమలగిరి జూన్ 08 మనం న్యూస్:** మండల పరిధిలోని వివిధ గ్రామాలలో భోనాలు, బతుకమ్మ కొలాటం, డప్పుసప్పుడుతో చెరువుల పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామాలలోని నల్లకుంట చెరువుకట్టమీద బతుకమ్మ ఆటపాటలు ఆడి పండుగను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శోభ, శ్రీనివాస్, ఎంపిటిసి ప్రవీణ్, నాయకుడు అంజయ్య, మల్లయ్య, రైతు సమన్వయ సమితి గ్రామ కోఆర్డినేటర్ ఉపేందర్, విఓఏ మల్లేష్, మహిళా సంఘం నాయకురాళ్లు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## గోపాలపురంలో ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవం



**హుజూర్‌నగర్,జూన్8,మనంన్యూస్:** మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో చండీయాగ బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవం గురువారం వేధపండితుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది. మహ పూర్ణాహుతి, అష్టదిక్షు బలిప్రధానం, కలశోద్యాసనం, పండిత ఆశీర్వచనం, పండిత సత్కారాం, యజ్ఞాప్రసాద వినియోగం, అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పాల్గొని చండీయాగం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ శాసనాల నాగసైదులు, ఎంపీటీసీ చీకూరి రాజారావు, అర్చకులు కొంకపాక రాధాకృష్ణమూర్తి, అలహరి నర్సింహచార్యులు, గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**వలిగొండ, జూన్ 8 (మనం న్యూస్):** భువనగిరిలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో వలిగొండ పట్టణానికి చెందిన వివిధ పార్టీల నాయకులు 20 మంది ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారు ఊర రాజు, రేవెల్లి జాషువా,ఎదురుగట్ల మహేష్, పర్వతం యాదగిరి, ఎదురుగట్ల నరసింహ,రేవెల్లి మచ్చగిరి, ఎదురుగట్ల కిష్టయ్య, ఎదురుగట్ల లింగస్వామి, చిగురుపాటి సామేల్, ఎదురుగట్ల స్వామి, రేవల్లి లింగస్వామి, రేవెల్లి లాజర్ తదితరులు చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, వలిగొండ పట్టణ అధ్యక్షులు ఎమ్మె లింగస్వామి, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు ఎడవెల్లి శాంతికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చెరువుల పండుగ



**త్రిపురారం, జూన్ 8(మనం న్యూస్) :** త్రిపురారం మండలం కేంద్రంలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం చెరువుల పండగ పురస్కరించుకొని త్రిపురారం మండల కేంద్రంలో బోనాలు కోలాటాలతో ప్రదర్శన నిర్వహిస్తూ చెరువు వద్దకు బయలుదేరడానికి సిద్ధంగా ఉన్న నాయకులు మహిళలు గ్రామ సర్పంచ్ అనుముల శ్రీనివాసరెడ్డి, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మరల చంద్రారెడ్డి, అనంతరెడ్డి, కార్యదర్శి వెంకటేశ్వర్లు, శ్యాంసుందర్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. బాబుసాయిపేటలో... త్రిపురారం మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం చెరువుల దినోత్సవం పురస్కరించుకొని త్రిపురారం మండలం బాబుసాయిపేట గ్రామంలో బోనాలు బతుకమ్మలు కోలాటాలతో చెరువు వద్దకు బయలుదేరిన టిఆర్ఎస్ నాయకులు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.